# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 121 ప్రకాశం, శనివారం 31- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి భద్రత మసోత్సవాలు భాగంగా శుక్రవారం సుమారు 150 మందికి ఆటో డ్రైవర్ కి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రత పాటించాల్సిన నియమాల్ని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు ఆటో డ్రైవర్లకు సూచించారు. అనంతరం డాక్టర్ చైతన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం డ్రైవర్ కి కొన్ని మెలకువలు సూచించారు......

## 78వ జాతిపిత మహాత్మా గాంధీ , వర్ధంతి మరియు షాహిద్ దివస్త్ సందర్భంగ నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా.... మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణంలోని గాంధీ పార్కులో మహాత్మా గాంధీ , విగ్రహానికి పూలమాలతో సత్కరించి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు మాట్లాడుతూ ఆనాడు దేశ స్వతంత్రం కోసం వారు చేసిన త్యాగాల ఫలితం గానే మనం ఇప్పుడు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. 1948 జనవరి 30న జాతిపిత మహాత్మా గాంధీ , నత్తురం గాడ్సే చేతులు హత్యకు గురయ్యారు.

ఈరోజు మహాత్మా గాంధీతో పాటు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను నివాళులు అర్పిస్తారు.

ఉదయం 11 గంటల గంటలకు దేశవ్యాప్తంగా రెండు నిమిషాలు మౌనం పాటిస్తారు. ఈ త్యాగాన్ని స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా ప్రత్యేక నివాళులు అర్పిస్తారు. భారత దేశ రాజధాని న్యూఢిల్లీలో మహాత్మా గాంధీ , సమాధి రాజ్ఘాట్ వద్ద భారతదేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి త్రీవిధ దళాధిపతులతో కలిసి నివాళులు అర్పిస్తారు.

ఈరోజు శాంతి అహింసా దినం గాంధీజీ అహింసా సిద్ధాంతాన్ని, శాంతిని గుర్తుచేసుకునే రోజు. ఈరోజు దేశ స్వతంత్రం కోసం త్యాగం చేసిన వారందరిని గుర్తుచేసుకొని ఒక జాతీయ స్మరణ దినం. మరియు డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ ఈరోజు అధికారంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం గాంధీ పేరును ప్రజల హృదయాలనుంచి తొలగించాలని కుట్రలు చేస్తుంది. దీనికి ఉదాహరణ మహాత్మా గాంధీ , పేరున ఉన్న మన్రేగ పథకం. ఆనాడు అధికారంలో ఉన్నటువంటి యూపీఏ -1 హయాంలో మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ , ఆధ్వర్యంలో శ్రీమతి సోనియా గాంధీ , నాయకత్వంలో ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సమావేశంలో భారత దేశంలోని పేద ప్రజల వలసలు ఆపడానికి ఈ పథకాన్ని



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామం లో 2006 ఫిబ్రవరి 2 న ఈ పథకాన్ని ప్రారంభిస్తే ఈ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ చట్టబద్ధత కల్పిస్తే ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ , పేరును తొలగించి విబిజి రాంజీ అనేటువంటి కొత్త పథకాన్ని తేవడం జరిగింది. ఆనాడు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అనుసరించే నాథురామ్ గాడ్సే భారత జాతిపిత మహాత్మా గాంధీ ,ని హత్య చేయడం భారతదేశ ప్రజలను దిగ్భ్రాంతిని చేసింది మరియు ఈరోజు అధికారంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఆర్ఎస్ సిద్ధాంతాలను అనుగుణంగానే మన జాతిపిత పేరూను తొలగించి నిరూపించింది =హా సిద్ధాంత వాదులని. రానున్న రోజుల్లో భారత దేశ ప్రజలు బిజెపి పార్టీని అధికారంలో నుంచి గద్దె దింపి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షులు సయ్యద్, ఇమ్రాన్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, ఉమ్మడి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మన్సూర్, షేక్ ఇమ్రాన్ మరియు సే ఖాసిం తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.....



క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా..... నూతన జాయింట్ కలెక్టర్ గా ఒంగోలు కలెక్టరేట్ లో తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కల్పనా కుమారి

## స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం



వలేటివారిపాలెంక్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,10 వ తరగతి విద్యార్థులకు సంబంధించిన స్టడీ మెటీరియల్ ను డి ఎల్ పి ఓ కే కృష్ణమోహన్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా హాస్టల్ కిచెన్ ,బాత్ రూమ్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నారాయణరావు, రాంబాబు, హాస్టల్ వార్డెన్ మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## జెసిగా కల్పనా కుమారి



ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,ప్రకాశం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి కలెక్టరేట్ లో తన ఛాంబర్ బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజాబాబును మర్యాద పూర్వకంగా కలిశారు.

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ,ని కలసిన మాజి ఎమ్మెల్యే అన్నా



క్రైమ్ కౌంటర్ న్యూస్ ... ప్రకాశం జిల్లా.. ఒంగోలు పట్టణం నందు అక్రమ మద్యమ కేసులో అరెస్టు అయ్యి నిన్నటి రోజున విజయవాడ సబ్ జైలు నుంచి విడుదల అయ్యి ఒంగోలు వస్తున్న సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ,ని మర్యాదపూర్వకంగా కలసిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , మరియు తదితర నాయకులు పాల్గొన్నారు...

## అమరావతి అభివృద్ధిలో మరో కీలక ముందడుగు.

క్రైం కౌంటర్ న్యూస్ : అమరావతి, జనవరి 30 : నవ్యాంధ్ర రాజధాని అమరావతి విద్యా హబ్‌గా రూపాంతరం చెందే దిశలో ఓ భారీ ముందడుగు పడింది. ప్రతిష్టాత్మక విద్యా సంస్థ బిట్స్ పిలానీ తన నూతన క్యాంపస్‌ను అమరావతిలో ఏర్పాటు చేసేందుకు అధికారికంగా ఒప్పందం కుదుర్చుకుంది.

కీలక ఒప్పందం..

ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం.. బిట్స్ పిలానీ సంస్థకు అవసరమైన భూమిని కేటాయించింది. తుళ్లూరు మండలంలోని మందడం, వెంకటపాలెం పరిధిలో మొత్తం 70.011 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో బిట్స్ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల మధ్య శుక్రవారం భూ విక్రయ ఒప్పందం పూర్తయింది. మొదటి దశలోనే సుమారు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.

క్యాంపస్ విశేషాలు, భవిష్యత్తు ప్రణాళిక..

బిట్స్ అమరావతి క్యాంపస్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యాధునిక సాంకేతికతతో తీర్చిదిద్దనున్నారు. ఈ క్యాంపస్ నిర్మాణాన్ని మొత్తం మూడు దశల్లో పూర్తి చేయనున్నారు. ఒక్కో దశలో అధునాతన మౌలిక వసతులను జోడిస్తూ క్యాంపస్‌ను విస్తరిస్తారు. కృత్రిమ మేధ (ూతీఊటఱఎఱఝశ్రీ ×అ-వశ్రీశ్రీఱస్త్రవఅషవ) సాయంతో పనిచేసే స్మార్ట్ భవనాలు, ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌తో, పర్యావరణానికి హాని కలగకుండా నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ప్రపంచ స్థాయి బోధనా పద్ధతులను




అందిస్తూ స్మార్ట్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేయనున్నారు. అమరావతి క్యాంపస్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. దశలవారీగా 10,000 మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది.

గడువు, ప్రవేశాలు..

ప్రభుత్వం, బిట్స్ పిలానీ సంస్థ లక్ష్యం ప్రకారం.. 2027 నాటికి నిర్మాణ పనుల మొదటి దశను పూర్తి చేసి, 2027 విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని ప్రణాళిక సిద్ధం చేశారు. బిట్స్ పిలానీ వంటి దిగ్గజ సంస్థ రాకతో అమరావతి ప్రాంతంలో గణనీయమైన మార్పులు రానున్నాయి. నిర్మాణ రంగం నుంచి విద్యా రంగం వరకు వేలాదిమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుంది.

# మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి తో గుంటక భేటీ.....

**కూటమి ప్రభుత్వానికి పరస్పరం సహకరించుకుందాం!**





**క్రైమ్ కౌంటర్ న్యూస్...** మాజీ మంత్రి,జనసేన రాష్ట్ర నాయకుడు బాలినేని శ్రీనివాస్ రెడ్డి ని హైదరాబాదులోని వారి నివాసం నందు మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి గురువారం న మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా వారి ఇరువురు నేతలు జిల్లా అభివృద్ధి కోసం చేపట్టవలసిన విధివిధానాలపై చర్చించినట్లు సమాచారం..ఈ సంవత్సరం కాలంలో కూటమి ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమం,అభివృద్ధి పథకాలపై ఇరువురి నేతలు కూలంకషంగా చర్చించారు..కూటమి ప్రభుత్వానికి పరస్పరం ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ అధినేతల లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని గుంటక ను బాలినేని కోరారు..ఈ భేటి లో గుంటక సుబ్బారెడ్డి తోపాటు, మాజీ డిఆర్ఈసిసి మెంబర్ ఎం.ఎన్.రెడ్డి మరియు కంభం వెంకటరమణ, గుంటక మహేందర్ రెడ్డి, గోలమారి శ్రీనివాస్ రెడ్డి, రాఘవ రెడ్డి సత్య,న్యాయవాది కమలాకర్, జోసెఫ్ సంపంగి తదితరులు ఉన్నారు...

# ఏపీలో బార్ల లైసెన్సులకు మళ్లీ దరఖాస్తులు.

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 30** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 301 బార్లకు లైసెన్సులు కేటాయించనుంది. బార్ల లైసెన్సుల కోసం ఏపీ ప్రభుత్వం ఇటీవలే షెడ్యూల్ వెలువరించింది. అయితే వివిధ కారణాలతో బార్ల లైసెన్సుల కోసం పెద్దగా దరఖాస్తులు రాలేదు. ప్రభుత్వం బార్లపై అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ విధించడాన్ని నిరసిస్తూ చాలామంది లిక్కర్ వ్యాపారులు బార్ల లైసెన్సుల దరఖాస్తు ప్రక్రియకు దూరంగా ఉన్నట్లు సమాచారం. జిల్లాలలో సీనియర్ అధికారులు రంగంలోకి దిగి చర్చలు జరిపినప్పటికీ ఈ పరిస్థితిలో పెద్దగా మార్పులు రాలేదు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 శాతం బార్ల లైసెన్సులు అమ్ముడుపోలేదు. మద్యం వర్తకుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఆందోళనల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏఆర్ఈటీని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మరోవైపు 2025-28 నూతన బార్ల విధానం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 301 ఓపెన్ కేటగిరీ బార్ల లైసెన్సులకు రీనోటిఫికేషన్ ఇస్తున్నట్లు ఏపీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ శ్రీధర్ చామకూరి వెల్లడించారు. ఇటీవల లాటరీ విధానంలో ఓపెన్ కేటగిరీ విధానంలో541 బార్లకు.. 84 బార్లకు రిజర్వ్?డ్ కేటగిరీ కింద లైసెన్సులు కేటాయించారు. అయితే 299 బార్ల లైసెన్సులు ఇప్పటికీ అమ్ముడుపోలేదు. ఈ నేపథ్యంలో ఈ 299 బార్లతో పాటుగా గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలో ఒక బార్ చొప్పున మొత్తం 301 బార్ల లైసెన్సుల కోసం రీనోటిఫికేషన్ ఇచ్చారు. ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రం వరకూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిబ్రవరి 5వ తేదీన లక్కీ డ్రా తీస్తారు.

ఏపీ ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీలో ఇటీవల కీలక మార్పులు చేసిన సంగతి తెలిసిందే. బార్లపై విధించే ఏఆర్ఈటీని రద్దు చేసింది. 2019 నవంబర్ నుంచి బార్లపై ఈ అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ విధిస్తున్నారు. అయితే ఈ ఏఆర్ఈటీని రద్దు చేస్తూ ఇటీవల నిర్ణయం తీసుకున్నారు.బార్ల యజమానులపై అదనపు ఆర్థిక భారాన్ని తగ్గించటంతో పాటుగా లిక్కర్ ధరలలో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఒకే రకమైన మద్యానికి వైన్ షాపులలో ఒకలా, బార్లలో ఒకలా మద్యం ధరలు ఉండకుండా.. సమానంగా లిక్కర్ రేట్లు ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నారు.

బార్లపై ఏఆర్ఈటీ రద్దు నిర్ణయంతో బార్ల యజమానులకు నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. ఈ నేపథ్యంలో 301 బార్లకు రీనోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించటంతో ఈ సారి దరఖాస్తులు పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.



# అతి త్వరలో పొదిలి నుండి రైళ్ళ రాకపోకలు...








**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా....**

అతి త్వరలో పొదిలి నుండి రైళ్ళ రాకపోకలు...

రైల్వే అధికారులతో ట్రెయిల్ రన్..

మళ్ళవరం నుండి పొదిలి,కనిగిరి వరకు పరిశీలన...

నిర్మాణా,రైల్వే లైన్ పనులు పరిశీలించిన డిఆర్ఎమ్...

మార్కాపురం జిల్లా పొదిలి రైల్వే స్టేషన్ నుండి రెండు,మూడు వారాలల్లో రైళ్ళ రాకపోకలు సాగేందుకు ఏర్పాట్లు పరిశీలిస్తున్నట్లు రైల్వే డిఆర్ఎమ్ సుదేష్ణ సేన్ తెలిపారు.

పనులు పూర్తి స్ధాయిలో ముగిసి ప్రారంభానాకి సిద్దంగా ఉందని ఉన్నతాధికారులకు లేఖ ద్వార తెలియజేశామని అందుకు సానుకులంగా ఉన్నట్లు ఆమె తెలిపారు.

మళ్ళవరం నుండి పొదిలి,కనిగిరి వరకు అధికారుల బృందం పర్యటించారు......

# మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మాం కందుకూరు రూరల్,** పట్టణంలో ఉన్న పెద్ద బజారులోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని స్థాపించిన నల్లమల్లి వెంకటేశ్వర్లు,పబ్బిశెట్టి వరదరాజా మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. తదనంతరం వారు జాతిపిత మహాత్మా గాంధీ చేసినటువంటి ఉప్పు సత్యాగ్రహం స్వాతంత్ర పోరాటం గురించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో జరుగుమల్లి మండలం అధ్యక్షులుకోటకిషోర్,తిరుమల, మయూర్ నాథ్, ఆర్యవైశ్య మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలను కాపాడతాం! రూరల్ ఎస్సై బాలకృష్ణ




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** రూరల్ ఎస్సై గా ఏ.బాలకృష్ణ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడుతామని చెప్పారు .అసాంఘికకార్యకలాపాలకు పాల్పడితే చర్యలను తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వినుకొండ నుంచి బదిలీపై ఇక్కడకు ఆయన వచ్చారు. రూరల్ ఎస్సై మహేంద్ర నాయక్ బదిలీ అయ్యారు.

# నేడు కందుకూరులో ఇద్దరు మంత్రుల పర్యటన



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఇద్దరు రాష్ట్ర మంత్రులు శనివారం వస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో పలు కార్యక్రమాలు శనివారం జరగనున్నాయి. కార్యక్రమాలు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామితో పాటు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు బీద రవిచంద్ర, కలెక్టర్ రాజాబాబు తదితరులు పాల్గొంటారనీ ఏం ఎల్ ఏ ఇంటూరినాగేశ్వరరావు తెలిపారు.ఉదయం 9 గంటలకు టిడ్కో కాలనీ సమీపంలో రూ86 లక్షలతో నిర్మించబోయే సీసీ రోడ్డుకు మంత్రులు శంకుస్థాపన చేస్తారనీ పేర్కొన్నారు. అనంతరం 4వ , 32 వ వార్డులలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేస్తారనీ చెప్పారు. టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మియావాకి అనే ప్రాజెక్టును ప్రారంభిస్తారనీ తెలిపారు.తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలను నాటి, పర్యావరణాన్ని పరిరక్షించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగా ఒకేసారి 2 వేలమంది విద్యార్థులతో వివిధ రకాల మొక్కలను నాటే కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొంటారనీ వివరించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, పర్యావరణ ప్రేమికులు, ప్రజలు హాజరై కార్యక్రమాల విజయవంతం చేయాలని కోరారు.

# రేపు కందుకూరులో మడివాల మాచిదేవ జయంతి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు:**రజకుల ఆరాధ్య దైవం మడివాళ మాచిదేవ స్వామి జయంతి కార్యక్రమాన్ని ఫిబ్రవరి 1వ తేదీన కందుకూరు పడమటి రజక పాలెంలో ఘనంగా నిర్వహించనున్నట్లు గాడ్గే బాబా రజక సంఘం కందుకూరు నాయకులు చిట్యాల శ్రీనివాసరావు మరియు భీమవరపు బుచ్చయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో పట్టణంలోని నలువైపుల గల రజక సోదరులంతా పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.మాచి దేవస్వామి కర్ణాటకలోని విజయపురి జిల్లా దేవరహిప్పగిరి గ్రామంలో పర్వతప్ప సుజ్ఞానమ్మ దంపతులకు 12వ శతాబ్దంలో జన్మించినట్లు చెప్పారు రజకుల హక్కుల కోసం పోరాడి సాధించిన ఘనుడన్నారు. ఈయన గౌరవార్థం బెంగళూరు విమానాశ్రయం,ఎలక్ట్రానిక్ సిటీ, బన్నెరఘాట్, హోసూర్ రోడ్, కోరమంగళ,బిటి ఏం లేఅవుట్ తదితర ప్రాంతాలలో పలు రహదారులకు ఆయన పేరు పెట్టినట్లు వివరించారు. రజక కులదైవమైన మాచిదేవ జయంతిని కందుకూరు పట్టణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా భక్తులు కోలాట ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ప్రచార కార్యదర్శి కొచ్చర్ల మాలకొండయ్య తెలిపారు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రజకులకు సూచించారు.

# ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణం లో ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా టౌన్ లోనికి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఎటువంటి భారీ వాహనాలు కానీ అతి భారీ వాహనాలు కానీ తిరగకుండా ఇచ్చిన సూచనలను అతిక్రమించి టౌన్ లోనికి ప్రవేశించి ట్రాఫిక్ అంతరాయానికి పాల్పడిన వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించామని సిఐ అన్వర్ భాషా తెలిపారు.వారిపై కేసులను నమోదు చేసి జరిమానా విధించామని ఆయన చెప్పారు. ఆయన వెంట పట్టణ ఎస్ ఐ శివ నాగరాజు ఉన్నారు.

# బిసి బాలికల హాస్టల్ లో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణంలో బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్ నందు శుక్రవారం గాంధీ వర్ధంతి సందర్భంగా కందుకూరు మానవత ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థినిలకు ప్లేట్లు, గ్లాసులు, బిస్కెట్లు శుక్రవారం పంపిణీ చేశారు. వీటితోపాటు డాక్టర్ పద్మజ, డాక్టర్ లక్ష్మీకుమారి విద్యార్థులకు మెడికల్ క్యాంప్ నిర్వహించి, విద్యార్థినిలకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానవతా చైర్మన్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ కందుకూరు మానవత ఆధ్వర్యంలో బీసీ హాస్టల్లో ఉన్న పేద విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. మా సంస్థ ద్వారా చనిపోయిన వారికోసం ఉచితంగా ఫ్రీజర్ బాక్సు అందజేస్తున్నామని, మానవత ద్వారా అవసరమైన వారికి రక్తదానం చేస్తున్నామని, ఇబ్బందుల్లో ఉన్న పేదవారికి ఆర్థిక సహాయంతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం మానవతా సభ్యుల ద్వారా ప్రభుత్వం అందజేసిన పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. అంతకుముందు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మానవతా సభ్యులు విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్ కే జబ్బర్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కే రత్నాకర్, మానవతా ప్రెసిడెంట్ గుర్రం చినల్లూరయ్య( +జూ), మానవతా కన్వీనర్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.కె గౌస్ బాషా, వైస్ మాలకొండయ్య, మానవతా సభ్యులు చిత్తూరు వెంకటేశ్వర్లు, గుమ్మల్ల మాల్యాద్రి, కే వెంకటేశ్వర్లు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, హాస్టల్ వార్డెన్ కృస్సేన్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో హృదయ విదారక ఘటన .. చలికి తట్టుకోలేకపోయిన పసిప్రాణం



క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 30 "అమ్మా.. ఎక్కడున్నావే.. తొమ్మిది నెలలు కడుపున నన్ను మోశావ్.. అలాంటిది తొమ్మిది రోజులైనా నన్ను నీ పొత్తిళ్లల్లో ఉంచుకోలేకపోయావా.. రా అమ్మా.. చలేస్తోందే.. ఇన్ని రోజులు నీ కడుపులో వెచ్చగా పడుకున్నా.. ఇప్పుడీ చలికి తట్టుకోలేకపోతున్నా.. నీ కడుపులో చీకటిగా ఉన్నా హాయిగా ఉండేది.. కానీ ఈ చీకటి నన్ను చంపేస్తోందే.. అదిగో దూరంగా కుక్కల అరుపులు వినిపిస్తున్నాయి.. గట్టిగా కేకలు వేయడానికి కూడా భయంగా ఉంది.. ఎక్కడున్నావే.. అర్ధరాత్రి, రోడ్డుపైనా, నన్ను ఒంటరిగా వదిలేసి ఎక్కడికి పోయావే.. అమ్మా ఓసారి ఇటు రావే.. పాలివ్వమని మారాం చేయను.. చందమామ రావే అంటూ ఎత్తుకుని తిప్పమని ఏడిపించను.. ఒకే ఒక మాట చెప్పి వెళ్లవే.. నన్నెందుకు కన్నావో ఒక్కటీ చెప్పవే.. నేనంటే ఇష్టం లేనప్పుడు మూడో నెలలోనే ముగిస్తే పోయేది కదా.. ఇటు రావే అమ్మా.."
అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేట ఆర్టీసీ బస్టాండులో అర్ధరాత్రి పూట చిమ్మ చీకటిలో, ఎముకలు కొరిగే చలిలో నడి రోడ్డుపై పడున్న ఓ శిశువు ఆవేదన ఇది. తొమ్మిది నెలలు మోసి కన్న తల్లి ఎందుకు వదిలేసిందో తెలియదు.. బతుకు భారమా.. పాపభారమా.. అనేది ఆ దేవుడికే తెలియాలి. కానీ ఎముకలు గడ్డ కట్టే చలిలో.. బొడ్డు కూడా ఊడకముందే ఆ చిన్నారికి నూరేళ్లు నిండిపోయాయి. బుధవారం ఆర్ధరాత్రి పూట. కృష్ణదేవిపేట ఆర్టీసీ బస్టాండులో కొంతమంది ప్రయాణికులకు రోడ్డుపై శిశువు కనిపించింది. ప్రయాణికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో స్థానిక ఎస్ఐ వెంటనే అక్కడకు చేరుకున్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతోఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్, ఓ అంగన్వాడీ కార్యకర్త వెంటనే అక్కడకు చేరుకున్నారు.
శిశువును కృష్ణదేవిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే అప్పటికే ఆ పసికందు ఊపిరి ఆగిపోయింది. ఎముకలు గడ్డకట్టే చలికి ఆ పసిప్రాణం తట్టుకోలేకపోయింది. కృష్ణదేవిపేటలో పసికందును పరీక్షించిన డాక్టర్లు.. చనిపోయినట్లు నిర్ధారించారు. దీంతో శిశువు మృతదేహాన్ని నర్సీపట్నం ఆస్పత్రికి తరలించారు. మరోవైపు రాత్రిపూట శిశువును బస్టాండులో ఎవరు వదిలేసి పోయారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ ఫుటేజీ సాయంతో వదిలి వెళ్లినవారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

# అడుగడుగునా.. నారాజనం! ఎయిర్పోర్టు నుంచి అఖండ స్వాగతం

**స్వాగత దండలతో ఎక్కడికక్కడ క్యూ**
**'హలో లోకేశ్'లో విద్యార్థుల ప్రశ్నలు**
**సోషల్ మీడియా పిల్లలకు దూరం చేస్తా**
**కాకినాడ కాజా స్వీట్..కార్యకర్తలు హాట్**
**హాస్టల్, కోరమండల్ ఆసుపత్రి ప్రారంభం**
**కాకినాడలో 9 గంటల పాటు పర్యటన**



క్రైం కౌంటర్ న్యూస్ : మంత్రి నారా లోకేశ్ పర్యటనకు టీడీపీ నేతలు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టా రు. అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి కాకినాడ జిల్లాలోకి అడుగు పెట్ట డంతో అడుగడుగునా పూల స్వాగతం పలికారు.కార్యకర్తలు పసుపు జెండాలు, బైక్ ర్యాలీతో వెంట సాగారు. రాజమహేంద్రవరం విమానాశ్రయంలో ఉదయం 9:30 గంటలకు దిగిన లోకేశ్కు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగ తం పలికారు.అక్కడి నుంచి రాజానగరం, అనపర్తి, పెద్దాపురం నియోజకవర్గం మీదుగా కాకినాడ చేరుకున్నారు. ఉదయం 11 గంటలకు జేఎన్టీయూకే చేరు కుని విద్యార్థులతో హలో లోకేశ్ కార్యక్రమంలో ముఖాముఖి మాట్లాడారు. 20 మందికిపైగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానాలు ఇచ్చారు. వివిధ ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు ప్రదర్శించిన స్టాళ్లను పరిశీలించారు. ఆదిత్య విద్యా ర్థులు తయారుచేసిన అరటిదవ్వ నుంచి ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రగతి విద్యార్థుల మొబైల్ బనానా ఎక్స్ ట్రాక్టర్, మరో కాలేజీ విద్యా ర్థులు సృష్టించిన రోబోను పరిశీలించారు. అనంతరం రూ.10 కోట్లతో నిర్మించి జేఎన్టీయూ బాయ్స్ హాస్టల్, సీసీ రోడ్లను ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా కోరమండల్కు వెళ్లి 60 పడకల ఆసుపత్రి ప్రారంభించారు. సాయంత్రం నాలుగు గంటలకు అచ్చంపేట జంక్షన్ వద్ద కాకి నాడ రూరల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. రాత్రి 8 గంటలకు జిల్లా ఎమ్మెల్యేలు, ఇన్ఛార్జులతో కాసేపు సమీక్షించి రాజమహేంద్రవరం విమానా శ్రయానికి తిరు గు పయనమయ్యారు.లోకేశ్ వెంట ఎంపీ సానాసతీష్, ఎమ్మె ల్యేలు కొండబాబు, పంతం నానాజీ, సత్య ప్రభ, దివ్య, ఎమ్మె ల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గుణ్ణం చంద్ర మౌళి, జోనల్ ఇన్ఛార్జి సుజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. లోకేశ్ పర్యటనలో అడుగడుగునా పోలీసులు అతి చేశారు. జేఎన్టీయూలో కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలను అడ్డుకున్నారు. విధుల్లో ఉన్న రెవెన్యూ అధికారులు, ఉద్యోగులను కూడా వెనక్కు పంపేశారు.పుష్కరాలు అద్భుతంగా నిర్వహిస్తాం..
వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను అద్భుతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే సివిల్ పనులు ఆరంభించినట్టు చెప్పారు. కుంభమేళా తరహాలో క్రౌడ్ మేనేజ్మెంట్ చేస్తామన్నారు. ఇందుకు ట్విన్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని జేఎన్టీయూ అం దుబాటులో తేవాలని సూచించారు. గోదావరి జిల్లాలో ఆక్వా, పామాయిల్,కోకో పంటలకు మరింత సహకారం అందిస్తామన్నారు. కాకినాడలో రాబోతున్న గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఉమ్మడి జిల్లాకు కొత్త దిశ చూపిస్తుందన్నారు. ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యం గురించి వివరిస్తూ తమ ఇంట్లో ఎవరికీ వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లేవని.. తమవన్నీ ఉమ్మడి ఆస్తులేనన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టీడీపీ క్యాడర్తో తనది ప్రత్యేక బంధం అన్నారు. చంద్రబాబును అక్రమంగా జైల్లో నిర్బం? దించినప్పుడు నాయకులు, కార్యకర్తలు పోరాడిన తీరు అద్భుతం అని పేర్కొన్నారు. కార్యకర్తల మాటే తమకు వేదవాక్కు అని, వారు వ్యతిరేకించి పని ఏదీ పార్టీ చేయ దన్నారు. కాకినాడ కాజా చాలా స్వీట్ అని, కానీ కార్యకర్తలు హాట్ అంటూ చమ త్కరించారు. త్వరలో అన్ని కమిటీలు పూర్తిచేస్తామని పేర్కొన్నారు.అనంతరం కొన్ని గంటల పాటు క్యాడర్తో లోకేశ్ ఓపిగ్గా ఫొటోలు దిగారు.
ప్రెస్కిల్లా : సోషల్ మీడియా బ్యాన్ సాధ్యమేనా?
లోకేశ్: సోషల్ మీడియాను పిల్లలు ఉపయోగించకుండా చేయడం నా ఆలోచన. ఆ దిశగా కసరత్తు జరుగుతోంది. సైబర్ బుల్లింగ్ 13-16 సంవత్సరాల మధ్యే జరుగుతోంది. ఫ్రాన్స్, బ్రిటన్, ఇండియాలోని గోవాలో ఇప్పటికే నిషేధం ఉంది.
సాయిప్రకాశ్ : పవన్కు మీకు మధ్య బాండింగ్?
లోకేశ్ : 2014 ఎన్నికల ఫలితాల తర్వాత పవనన్నను హైదరాబాద్లో మొదట కలిశా. చంద్రబాబును రిమాండ్లో పెట్టినప్పుడు పవన్ వచ్చారు. అక్కడ మాట్లాడుకున్నాం. కష్టకాలంలో ఆదుకున్నవారిని జీవితాంతం గుర్తుపెట్టుకోవాలి.
ఆలయశ్రీ : జాబ్ ఎలా సంపాదించాలి?
లోకేశ్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 755 కంపెనీలు ఏపీకి వచ్చాయి. వ్యవసాయంలో దక్షిణ భారతదేశంలో నెంబర్ 1గా ఉన్నాం. సంక్షేమం,ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం.
కీర్తి : ఎదిగేందుకు అవకాశాలెలా కల్పిస్తారు?
లోకేశ్ : యువత జాబ్స్ క్రియేటర్స్గా తయారుకావాలన్నది నా లక్ష్యం. చంద్రబాబు ఒక సీరియస్ ఎంటర్ప్రెన్యూరర్ 4 పరిశ్రమలు ప్రారంభించి మూడింటిలో ఫెయిలై 4వ ది హెరిటేజ్లో సక్సెస్ అయ్యారు.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా ఘనంగా ప్రారంభమైన అనకాపల్లి ఉత్సవ్



**కొండకర్ల ఆవ వద్ద ఉత్సవాలకు శ్రీకారం**
**బోటులో విహరించిన స్పీకర్, ప్రజాప్రతినిధులు**
**ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఆకట్టుకొంటున్న ఫ్లవర్ షో**
**ముత్యాలమ్మపాలంలో బీచ్ ఫెస్టివల్**
**పెద్ద ఎత్తున తరలివచ్చిన సందర్శకులు**
**ఎన్టీఆర్ స్టేడియంలో యువతను ఉర్రూతలూగించిన గాయని సునీత సంగీత విభావరి**

జిల్లాకు ఉత్సవ్ శోభ సంతరించుకుంది. రెండు రోజులపాటు నిర్వహించే 'అనకాపల్లి ఉత్సవ్'కు శుక్రవారం ఉదయం అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ వద్ద స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఇతర ప్రజాప్రతినిధులు శ్రీకారం చుట్టారు. మధ్యాహ్నం అనకాపల్లి బెల్లం మార్కెట్యార్డులో పుష్ప ప్రదర్శనను ప్రారంభించారు. పువ్వులతో రూపొందించిన వివిధ రకాల ఆకృతులను చూసి సందర్శకులు మంత్రముగ్ధులయ్యారు. సాయంత్రం పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం సముద్ర తీరంలో బీచ్ ఫెస్టివల్ను ప్రారంభించారు. రాత్రి ఎన్టీఆర్ స్టేడియంలో ప్రముఖ సినీ గాయని సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి యువతను ఉర్రూతలూగించింది. ఈ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఫుడ్స్టాల్స్ వద్ద రద్దీ నెలకొంది. కాగా ఉత్సవ్లో రెండో రోజైన శనివారం రాత్రి 7.30 గంటల నుంచి ఎన్టీఆర్ స్టేడియంలో ప్రముఖ సినీ గాయకుడు రామ్ మిరియాల ఆధ్వర్యంలో సినీ మ్యూజికల్ నైట్ను ఏర్పాటు చేశారు. ఇదే వేదికపై స్థానిక కళాకారుల నృత్య ప్రదర్శనలు ఉంటాయి.

**యువతకు ఉపాధి**


**జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర**

అనకాపల్లి/అచ్యుతాపురం రూరల్, జనవరి 29 : రాష్ట్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కొండకర్ల ఆవలో శుక్రవారం ఉదయం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుతో కలిసి అనకాపల్లి ఉత్సవ్ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, పర్యాటక అభివృద్ధి ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చేస్తామని చెప్పారు. విశాఖ, అనకాపల్లి, అరకు ఉత్సవాలతో ఏపీలో పర్యాటక అవకాశాలను చాటిచెప్పామన్నారు. రాష్ట్రానికి సుమారు వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీరం ఉందని, ఎన్నో సుందరమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, పలుచోట్ల చారిత్రక చిహ్నాలున్నాయని, వీటన్నింటినీ పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నదని చెప్పారు.

**కొండకర్ల ఆవకు ఉత్సవ శోభ**

అనకాపల్లి ఉత్సవ్లో భాగంగా కొండకర్ల ఆవ వద్ద శుక్రవారం ఉదయం ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ రమేశ్, ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. గాలిలోకి బెలూన్లు ఎగురవేశారు. అనంతరం నాటు పడవల్లో ఎక్కి ఆవలో షికారు చేశారు. ఉత్సవ్ సందర్భంగా ఇక్కడ ఫుడ్ స్టాల్స్లో మాడుగుల హల్వా, అరకు కాఫీ అందుబాటులో వుంచారు. ఇంకా ఏటికొప్పాక లక్కబొమ్మలు, పలు రకాల హస్త కళలను ప్రర్శించారు. ఫొటో బూత్ వద్ద మంత్రులు, ప్రజాప్రతినిధులు సెల్ఫీలు దిగారు. వివిధ రకాల నేలవేషాలు, విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. స్థానికులతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి ఉత్సవ్లో ఉల్లాసంగా గడిపారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్బాబు, కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, బత్తుల తాతయ్యబాబు, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కలెక్టర్ విజయ్కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, కూటమి నాయకులు దాడి రత్నాకర్, సుందరపు సతీష్, రాజాన రమేశ్కుమార్, పీలా తులసీరాం, పిన్నమరాజు వాసు, గొంతిన భక్తసాయిరాం, డ్రీమ్స్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## 'ఆయన గోల్డ్ ఎహే'..

తెలుగు ఇండియన్ ఐడల్ వేదికపై నందమూరి బాలకృష్ణను కలిసిన క్షణాలను గాయని లాలస ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ అనుభవాలు తన జీవితంలోనే ది బెస్ట్ అని ఆమె పేర్కొన్నారు. బాలకృష్ణతో తన మొదటి అనుభవాన్ని వివరిస్తూ, ఎపిసోడ్ షూటింగ్ రోజు కంటెస్టెంట్లు కాస్ట్యూమ్స్ మార్చుకోవడానికి వెళ్లేలోపే బాలకృష్ణ సెట్‌కు వచ్చి కూర్చున్నారని లాలస చెప్పారు. సాధారణంగా గెస్టులు కంటెస్టెంట్ల తర్వాత వస్తారని, అయితే బాలకృష్ణ ముందుగానే రావడం ఆయన క్రమశిక్షణకు నిదర్శనమన్నారు. ఆయన సెట్‌లో ఉండగా ఒకరకమైన నిశ్శబ్దం, భయం, గౌరవం ఉంటాయని ఆమె తెలిపారు. బాలకృష్ణ ఇంట్రడక్షన్ డాన్స్ షూటింగ్ సమయంలో.. కొరియోగ్రాఫర్ రెండు, మూడు సార్లు మాత్రమే చూపించగా, ఆయన చాలా నిశితంగా గమనించి, రెండు టేకుల్లోనే ఆ డాన్స్ మూవ్స్ పూర్తి చేశారని లాలస ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన అనుభవం, సీనియారిటీకి తాను సెల్యూట్ చేస్తానని అన్నారు. ఎపిసోడ్ షూటింగ్ పూర్తయిన తర్వాత బాలకృష్ణ వెళ్లిపోయారని, అయితే ఒక వారం తర్వాత తన ఫోన్‌కు ఒక మిస్డ్ కాల్ వచ్చిందని లాలస గుర్తుచేసుకున్నారు. అది నందమూరి బాలకృష్ణ నంబర్ అని గుర్తించకుండా, ఆమె తరగతిలో ఉన్నందున కాల్‌ను అటెంట్ చేయలేదు. క్లాస్ అయిపోయాక లాలస ట్రై చేస్తే బిజీ వచ్చింది. కాసేపటికి ఆమెకు మళ్లీ అదే నంబర్ నుంచి ఫోన్ రాగా, కాల్ లిఫ్ట్ చేయగా.. లాలస అని బాలకృష్ణ వాయిస్ వినిపించేసరికి తాను షాక్ అయ్యానని చెప్పారు. ఎపిసోడ్ రోజు కంగారులో ఎవరితోనూ మాట్లాడలేకపోయానని, అందువల్ల టాప్ సిక్స్‌లో ఉన్న కంటెస్టెంట్లందరికీ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడుతున్నానని బాలకృష్ణ చెప్పినట్లు లాలస వివరించారు. దాదాపు పది నిమిషాల పాటు తమ కుటుంబ సభ్యుల గురించి, ఆమె చదువు గురించి, సొంత ఊరి గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారని ఆమె చెప్పారు. ఈ సంఘటన బాలకృష్ణపై తన గౌరవాన్ని మరింత పెంచిందని ఆమె అన్నారు.ఆ తర్వాత బాలకృష్ణకు కోవిడ్ వచ్చినప్పుడు, లాలస టేక్ కేర్ సర్ అని ఒక సాధారణ మెసేజ్ పంపించారు. అయితే, దానికి బాలకృష్ణ అప్పుడు రిప్లై ఇవ్వలేకపోయినా, ఒక వారం తర్వాత మళ్లీ లాలసకు స్వయంగా ఫోన్ చేసి, మెసేజ్‌కు రిప్లై ఇవ్వలేకపోయినందుకు సారీ చెప్పారని లాలస తెలిపారు. ఐదు నిమిషాల పాటు కోవిడ్ లక్షణాల గురించి అడిగి తెలుసుకున్నారని ఆమె పేర్కొన్నారు. బాలకృష్ణ వంటి గొప్ప వ్యక్తి తనతో అంత ప్రేమగా మాట్లాడటం, ఆయన నంబర్ తన వద్ద ఉండటం ఇప్పటికీ నమ్మలేకపోతున్నానని ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయనకు ఎంతో మంది అభిమానులు ఉన్నారని, అయినా కూడా తనలాంటి వారికి స్వయంగా ఫోన్ చేసి మాట్లాడడం ఆయన గొప్పతనమే అని లాలస ప్రశంసించారు.





## ఎండిన అల్లం మహిమ..

అల్లం మన వంటగదిలో సాధారణంగా కనిపించే సుగంధ ద్రవ్యాలలో ఒకటి. టీ తయారు చేయడం నుండి కూరగాయలకు రుచికోసం అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే, ఆరోగ్యపరంగా తాజా అల్లం కంటే, ఎండిన అల్లం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దీనిని సాధారణంగా శొంఠి అని కూడా పిలుస్తారు. ఈ ఎండిన అల్లంతో తయారుచేసిన హెర్బల్ టీ తాగడం వల్ల శరీరం దాదాపు 90--110 కేలరీలు ఎక్కువగా బర్న్ అవుతుందని అనేక అధ్యయనాల ఫలితాలు చూపించాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే శొంఠిని తీసుకోవడం వల్ల శరీరం కొవ్వును కరిగించే సామర్థ్యం దాదాపు 10శాతం పెరుగుతుంది. అంటే మీరు కొన్ని వారాల పాటు ఎండిన అల్లంను క్రమం తప్పకుండా తీసుకుంటే, మీరు సగటున 1 నుండి 1.5 కిలోల బరువు తగ్గవచ్చు. అందువల్ల, బరువు తగ్గాలనుకునే వారికి ఎండిన అల్లం తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.

మైగ్రేన్, వికారం నుండి ఉపశమనం:

ఎండిన అల్లం బరువు తగ్గడానికి మాత్రమే కాకుండా, నొప్పి, వికారం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మైగ్రేన్లపై అధ్యయనాల్లో అల్లం నొప్పి తీవ్రతను, వికారం అనుభూతిని తగ్గిస్తుందని కనుగొన్నాయి. తేలికపాటి మైగ్రేన్లలో దీని ప్రభావం కొన్నిసార్లు ప్రామాణిక నొప్పి నివారణ మందులతో పోల్చదగినదిగా కనుగొనబడింది. ఇంకా, గర్భధారణ, చలన అనారోగ్యం, శస్త్రచికిత్స తర్వాత వికారం కోసం అల్లం యోజనాలకు బలమైన శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయి.

ఎండిన అల్లం ఎందుకు ఎక్కువ ప్రభావవంతంగా ఉంటుంది?:


అల్లం ఎండబెట్టినప్పుడు, దానిలో ఉండే జింజెరాల్స్ అనే మూలకాలు షోగోల్స్‌గా మారుతాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. షోగోల్స్ ఎక్కువ యాంటీ ఇన్ఫ్లమేటరీగా ఉంటాయి. ఇవి శరీరంలో వేడిని ఉత్పత్తి చేయడం ద్వారా కేలరీల బర్నింగ్‌ను పెంచుతాయి. ఇవి బ్రౌన్ ఫ్యాట్‌ను యాక్టివేట్ చేస్తాయి. ఇది శరీర కొవ్వును కాల్చడంలో సహాయపడుతుంది. ఈ విధంగా, తాజా అల్లం కంటే ఎండిన అల్లం తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది.

దీన్ని ఎలా తీసుకోవాలి..?

పోషకాహార నిపుణులు ఒక కప్పు వేడి నీటిలో 1/2 నుండి 1 టీస్పూన్ ఎండు అల్లం పొడిని కలిపి త్రాగాలని సిఫార్సు చేస్తున్నారు.

ఏ సమయంలో తీసుకోవాలి?

మీరు దీన్ని ఎప్పుడైనా తినవచ్చు, అయితే ఉదయాన్నే ఎండిన అల్లం నీరు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. జీవక్రియను పెంచడానికి ఉదయం ఇది చాలా మంచిది. మైగ్రేన్లు లేదా వికారం కోసం, మీరు భోజనం తర్వాత ఈ నీటిని తాగొచ్చు.



## అరటి పండ్లు.. ఖర్జూరం.. తక్షణ శక్తి కోసం ఏది తినాలో తెలుసా?

ఇటీవలి కాలంలో ప్రతి ఒక్కరిలో అలసట, బలహీనత ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ సమస్య ఉదయం నిద్రలేచిన వెంటనే ప్రారంభమైతే.. మళ్లీ రాత్రి నిద్రపోయే వరకు ఉంటుంది. దీనికి అనేక కారణాలు ఉన్నప్పటికీ అటువంటి సమస్యల నుంచి బయటపడటానికి సులభమైన మార్గాన్ని నిపుణులు చెబుతున్నారు. అదేంటంటే.. ఈ అలసటను వదిలించుకోవడానికి వ్యాయామం, త్వరగా శక్తిని పొందడానికి చాలా మంది అరటిపండ్లు లేదా ఖర్జూరాలు తీసుకుంటూ ఉంటారు. కానీ వీటిలో ఏది ఉత్తమమో, ఏ సమయంలో ఏది తినాలో తప్పక తెలుసుకోవాలి. తద్వారా మీరు రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. కాబట్టి ఈ రెండు ఆహారాల మధ్య తేడా ఏమిటో, ఆరోగ్యానికి ఏది మంచిదో ఇక్కడ తెలుసుకుందాం..

ఒక అరటిపండులో దాదాపు 105 కేలరీలు ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు, పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. అరటిపండ్లతో పోలిస్తే, ఖర్జూరం కేలరీలు ఎక్కువగా ఉంటాయి. కేవలం మూడు లేదా నాలుగు ఖర్జూరాలు తినడం వల్ల మీకు 90 నుంచి 120 కేలరీల శక్తి లభిస్తుంది. అంతే కాదు వాటిలో ఫైబర్, ఐరన్, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఎక్కువసేపు వ్యాయామం చేయాలనుకునేవారికి లేదా రోజంతా ఉత్సాహంగా పనిచేయాలనుకునే వారికి, అరటిపండ్లు మంచివి. వాటిలోని ఫైబర్ చక్కెరను నెమ్మదిగా రక్తంలోకి విడుదల చేస్తుంది. తద్వారా ఎక్కువ సమయం శక్తిని అందించడానికి సహాయపడుతుంది.

శీఘ్ర శక్తికి ఏది మంచిది?

వ్యాయామం తర్వాత అలసిపోయినా లేదా నీరసంగా అనిపించినా తక్షణ శక్తి కోసం ఖర్జూరం తినడం మంచిది. ఎందుకంటే వాటిలో అధిక మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది. శరీరానికి వెంటనే గ్లూకోజ్‌ను అందిస్తుంది. అందుకే ఉపవాసం ఉన్నవారు ఖర్జూరాన్ని తినేందుకు ఇష్టపడతారు. కానీ డయాబెటిస్ ఉన్నవారు వీలైనంత వరకు ఖర్జూర వినియోగాన్ని నియంత్రించుకోవాలి. కండరాల తిమ్మిరితో బాధపడేవారు కూడా ఖర్జూరం తినవచ్చు. ఇందులో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది కండరాలు త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది.

## ఆఖరి పోరులో టీమిండియా విలన్‌పై వేటు..

భారత్, న్యూజిలాండ్ మధ్య ఉత్కంఠగా సాగుతున్న టీ20 సిరీస్ చిట్టచివరి అంకానికి చేరుకుంది. తిరువనంతపురంలో జరగనున్న ఐదవ, ఆఖరి టీ20 మ్యాచ్, సిరీస్ ఫలితం కంటే కూడా టీమిండియా ప్రపంచకప్ సన్నాహకాలకు అత్యంత కీలకం కానుంది. భారత్ ఇప్పటికే సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకున్నప్పటికీ, నాలుగో మ్యాచ్‌లో ఎదురైన ఓటమి టీం మేనేజ్‌మెంట్‌ను పునరాలోచింపజేసింది. టీ20 ప్రపంచకప్‌నకు ముందు తమ ఆధిక్యాన్ని 4-1కి పెంచుకోవడంతో పాటు, తమ పర్ఫెక్ట్ ప్లేయింగ్ ఎలెవెన్‌ను కనుగొనడానికి భారత్ ఈ మ్యాచ్‌ను ఒక అవకాశంగా చూస్తోంది.నాలుగో మ్యాచ్‌లో టీమిండియా చేసిన ప్రయోగాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. ఐదుగురు స్పెషలిస్ట్ బౌలర్లతో బరిలోకి దిగడం వల్ల బ్యాటింగ్ డెప్త్ తగ్గింది. కీలకమైన ఛేజింగ్‌లో టీమిండియా తడబడింది. ఈ అనుభవంతో, ఆఖరి మ్యాచ్‌లో సరైన, బలమైన జట్టుతోనే భారత్ బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రపంచకప్‌నకు ముందు తుది జట్టుపై స్పష్టత రావడానికి ఇది చివరి అవకాశం కావడంతో, ఫస్ట్ ఛాయిస్ ఆటగాళ్లతోనే భారత్ మైదానంలోకి దిగనుంది.

ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ బరిలోకి దిగుతారని అంచనా. అభిషేక్ శర్మ దూకుడు మీదున్నా, రెండు మ్యాచ్‌లలో డకౌట్ అవ్వడం, మరో రెండు మ్యాచ్‌లలో హాఫ్ సెంచరీలు సాధించడం అతని ఫామ్‌కు అద్దం పడుతుంది. తిరువనంతపురంలో అతనిపై భారీ అంచనాలున్నాయి. అయితే, సంజూ శాంసన్ ఫామ్ టీం మేనేజ్‌మెంట్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. టీ20 ప్రపంచకప్‌లో ఆత్మవిశ్వాసంతో ఆడాలంటే శాంసన్ ఈ మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంది. గత మ్యాచ్‌కు దూరంగా ఉన్న ఇషాన్ కిషన్ తిరువనంతపురంలో తిరిగి జట్టులోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. నాలుగో స్థానంలో సూర్యకుమార్ యాదవ్, ఐదో స్థానంలో పేస్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఆడతారు. పరిస్థితిని బట్టి శివం దూబే, రింకూ సింగ్ వంటి ఆటగాళ్లకు అవకాశం దక్కవచ్చు.

బౌలింగ్ విభాగంలోనూ కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. గత రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న అక్షర్ పటేల్ ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. గత మ్యాచ్‌లో భారీగా పరుగులు సమర్పించిన హర్షిత్ రాణాను కొనసాగిస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. వరుసగా రెండు మ్యాచ్‌లు ఆడిన బుమ్రాకు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్‌లలో ఒకరికే అవకాశం దొరకవచ్చు. వరుణ్ చక్రవర్తి స్పిన్ అటాక్‌లో కీలకంగా మారనున్నాడు. యువ పేసర్ అర్షదీప్ సింగ్ పైన కూడా అంచనాలు నెలకొన్నాయి.

అయితే, శ్రేయస్ అయ్యర్‌కు మాత్రం మరోసారి నిరాశ తప్పేలా లేదు. అతను టీ20 ప్రపంచకప్ జట్టులో లేకపోవడంతో, కివీస్‌తో మ్యాచ్‌లలో అతనికి అవకాశాలు లభించడం లేదు. ఇషాన్ కిషన్ తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నందున, టీం మేనేజ్‌మెంట్ అయ్యర్ వైపు చూడటం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా, తిరువనంతపురంలో భారత తుది జట్టు కూర్పుపై అభిమానుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. ప్రపంచకప్‌కు ముందు ఈ మ్యాచ్ టీమిండియాకు ఒక కీలకమైన పరీక్ష వంటిది.




## టీమిండియాకు భారీ ఊరట..

న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా సైడ్ స్ట్రెయిన్ గాయానికి గురైన వాషింగ్టన్ సుందర్, ప్రస్తుతం కోలుకునే ప్రక్రియలో ఉన్నాడు. తాజా నివేదికల ప్రకారం, ఆయన ఇప్పటికే బ్యాటింగ్ ప్రారంచినట్లు తెలుస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో బౌలింగ్ కూడా మొదలుపెట్టనున్నాడు. స్వల్పంగా ఎముక చిట్లినట్లు మొదట గుర్తించినప్పటికీ, అది పెద్ద సమస్య కాదని, షెడ్యూల్ ప్రకారమే నయమవుతుందని వైద్య నిపుణులు ధృవీకరించారు.

సూపర్ 8 లక్ష్యంగా వ్యూహాలు.. ఫిబ్రవరి 7న అమెరికాతో జరగనున్న తొలి మ్యాచ్‌కు సుందర్ అందుబాటులో ఉండటం అనుమానమే అయినప్పటికీ, మేనేజ్మెంట్ ఆయనను జట్టుతోనే ఉంచాలని నిర్ణయించింది. జట్టులో ఉన్న ఏకైక స్పెషలిస్ట్ ఆఫ్-స్పిన్నర్ కావడంతో, టోర్నీ సెకండాఫ్ (సూపర్ 8) లో ఆయన పాత్ర అత్యంత కీలకం కానుంది. ముఖ్యంగా ప్రత్యర్థి జట్టులో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నప్పుడు పవర్ ప్లేలో సుందర్ బౌలింగ్ టీమ్ ఇండియాకు ప్రధాన అస్త్రం.

తిలక్ వర్మ ఫిట్‌నెస్ అప్‌డేట్.. మరోవైపు యువ బ్యాటర్ తిలక్ వర్మ కూడా పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్ టీ20 సిరీస్ ముగిసిన తర్వాత ముంబైలో జట్టుతో కలిసే అవకాశం ఉంది. ప్రపంచకప్ కంటే ముందు జరిగే రెండు వార్మప్ మ్యాచ్‌లకు ఆయన అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. వైద్య సిబ్బంది క్లియరెన్స్ ఇచ్చిన వెంటనే తిలక్ వర్మ వరల్డ్ కప్ సన్నాహాల్లో పాల్గొంటాడు. జట్టు సమతుల్యతలో సుందర్ కీలకం.. వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ మధ్య ఓవర్లలో రాణిస్తున్నా, పవర్ ప్లేలో పరుగులు కట్టడి చేస్తూ వికెట్లు తీయగల సామర్థ్యం వాషింగ్టన్ సుందర్ సొంతం. అంతేకాకుండా, లోయర్ ఆర్డర్‌లో ఆయన అందించే బ్యాటింగ్ లోతు జట్టుకు అదనపు బలాన్నిస్తుంది. రియాన్ పరాగ్ ప్రస్తుతం అందుబాటులో లేకపోవడంతో, సుందర్ 100 శాతం ఫిట్‌గా లేకపోయినా ఆయనను జట్టులో కొనసాగించడానికి మేనేజ్మెంట్ సిద్ధంగా ఉంది.

బీసీసీఐ వైద్య బృందం సుందర్ విషయంలో ఎటువంటి తొందరపాటు ప్రదర్శించడం లేదు. అధికారిక వార్మప్ మ్యాచ్‌లు మిస్ అయినా, టోర్నీ ప్రారంభం నాటికి ఆయన జట్టుతో కలుస్తారు. సూపర్ 8 వంటి హై-స్టేక్స్ మ్యాచుల్లో సుందర్ ఉనికి భారత్‌కు కలిసొచ్చే అంశం.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com